జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 21-12-2025 పేజీలు : 10

కరీంనగర్ బ్యూరో , డిసెంబరు 20 :
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. మహాత్మాగాంధీ పేరుకు బదులు వివిజీ రామ్‌జీని చేర్చడం ఒక అంశమైతే.. ఇంకా పథకంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోబోతున్నాయోనన్న చర్చ సర్వత్రా నెలకొంది. రెండు దశాబ్దాల క్రితం నాటి యూపీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చింది. మార్పులు జరిగితే కొన్ని ప్రతికూలతలు, మ రికొన్ని అనుకూలతలు ఉండనున్నట్లు తెలుస్తోంది. పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధించాలన్న డిమాండ్ ఓవైపు ఉండగా, మార్పుల తరువాత ఉన్న పనులు నీరుగారే ప్రమాదముందన్న చర్చ సాగుతోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వమే పూర్తి స్థాయి నిధులు కేటాయించే ఈ పథకంలో ఇప్పుడు కేంద్రం, రాష్ట్ర వాటాలు ఉండాలని నిర్ణయించనుండటంతో నిధుల కొరతతో ముందుకు సా గుతుందా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ప్రస్తుతం చేపట్టే పనుల్లో చాలావరకు నిర్మాణాత్మకమైన పనులు లేకపోవడంతో కొత్తగా వచ్చే మార్పులలో నిర్మాణాత్మకమైన పనులను ఎక్కువగా చేయించాలన్న ఆలోచన చేస్తున్నారు.



# ‘ఉపాధి’కి హామీ దక్కేనా..?

- పథకంలో చోటుచేసుకోనున్న మార్పులు
- 100 నుంచి 125 రోజులకు పనిదినాల పెంపునకు కసరత్తు .. రోజు కూలి రూ.325కు..
- రాష్ట్రం వాటాతో నిధుల కేటాయింపు ఇబ్బందికరమే
- నిర్మాణాత్మక పనులపై దృష్టి

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 20( ప్రజాజ్యోతి):
జనవరి మాసంలో నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, పోలీస్ విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా ఉంటూ మాస ఉత్సవాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు సమన్వయంతో నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు.




3

## ఫెర్టిలైజర్ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలి

- ప్రతి షాప్ వద్ద హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉండాలి
- ఆయిల్ పామ్ లక్ష్యం చేరుకోవాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష

5 లో..



# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

**కొనరావుపేట: డిసెంబర్.20(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందరరేగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సభ్యుల సంక్షేమం కోసం ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు అలాగే సామాజిక సేవ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



శ్రీనివాస్ వార్డు సభ్యులు ముదిరాజ్ సంఘం సభ్యులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్
- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 20 (ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృషా?రావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్బంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు




ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

**డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం:**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్బంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కానారేన్స్ లో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మణ్, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్అండ్ బీ డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, విద్య శాఖా అధికారులు, ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

# మృత హెూంగార్డ్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 20:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో మృతి చెందిన హెూంగార్డ్ కె. చంద్రయ్య కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.15 వేల చెక్కును అదనపు డైరెక్టర్ జనరల్ హెూంగార్డ్స్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ తన కార్యాలయంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందరరేగా



అదనపు డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా భద్రత కోసం సేవలందిస్తూ మరణించిన సిబ్బంది కుటుంబాలను ఆదుకోవడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హెూంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కొనసాగుతున్న చేరికల వెల్లువ



**తిమ్మాపూర్ డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సర్పంచుల్లో చాలా మంది కాంగ్రెస్ పార్టీ చేరేందుకు క్యూ కడుతున్నారు. రోజురోజూ చేరికల వెల్లువ కొనసాగుతున్నది. బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు కొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే శనివారం బెజ్జంకి మండలం బేగంపేట గ్రామ సర్పంచు ఏల విజయ-శ్రీనివాస్,ఉప సర్పంచ్ మధు, శంకరపట్నం మండలం ముత్తారం సర్పంచు మారవేణి రాజయ్య, తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామ సర్పంచ్ ఆసోద శ్రీనివాస్, మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డితోపాటు అనేక గ్రామాల వార్డు సభ్యులు గుంటుక అంజలి, మంద వికాస్, కొలిపాక రజిత, మంద కుమార్ తదితరులకు ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఇల్లంతకుంట మండలం అనంతారం, ఒబులాపురం, బెజ్జంకి మండలం తోటపల్లి, మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపలకల గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, శ్రీగిర రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, వినోద్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్, శీలం నర్సయ్య, బుర్ర తిరుపతి, జనగం శంకర్, పిట్టల అంజయ్య, వరుణ్, రాజమహేందర్, అజయ్,లక్ష్మణ్,కొరిమి మల్లయ్య, కనకయ్య, బుర్ర అంజయ్య, నూనె రాజేందర్,ఇజిగిరి రాజమౌళి, కె.రామచంద్రయ్య, పంజాల రాజవీరు, కనకం రవీందర్, సుద్దాల రాజేందర్, పల్లె మహేష్, ఇజిగిరి శ్రీనివాస్, ఎం.సంతు, గాలి మల్లయ్య, మారవేణి కృష?, మంద రామయ్య, మారవేణి శ్రీకాంత్, కనకం కుమార్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన వృక్షశాస్త్ర విద్యార్థుల క్షేత్ర పర్యటనలి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర విద్యార్థిని విద్యార్థులు శైవలాల సేకరణలో భాగంగా దిగువ మానేరు డ్యామ్ ను వృక్షశాస్త్ర విభాగధిపతి డా.సాయిని కిరణ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఇందులో భాగంగా శైవలాల సేకరణ ఏ విధంగా చేయాలి, ఏ విధంగా భద్రపరచాలి, వాటి యొక్క ఆర్థిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ క్షేత్ర పర్యటన లక్ష్యాలను విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపకులు డా. అభినేష్, డా.శివకుమార్ శైవలాల ఆవశ్యకతను వివరించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలోనే కాకుండా క్షేత్ర పర్యటన చేసినప్పుడే ఆచరణాత్మక జ్ఞాన సమూపార్జన, వాస్తవిక అనుభవాలను నేర్చుకోవచ్చని తెలియజేసారు. వృక్ష శాస్ర విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.



## ఎన్నికల విధులకు గైర్హాజరైన 713 మందికి షోకాజ్ నోటీసులు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 20( ప్రజాజ్యోతి):** మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలకు విధులు కేటాయించినప్పటికీ ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన 713 మంది ఉద్యోగులకు జిల్లా విద్యాధికారి, గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారి అశ్విని తానాజీ వాకడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈనెల 11, 14, 17 తేదీల్లో జరిగిన ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ ఆఫీసర్ గా విధులు కేటాయించినప్పటికీ సంబంధిత ఉద్యోగులు విధులకు హాజరు కాలేదని, తద్వారా ఎన్నికల నిర్వహణకు అసౌకర్యం ఏర్పడిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు సిసిఏ నియమాల ప్రకారం సదరు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోరాదో లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఆదేశించారు.

## మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**కోనరావుపేట: డిసెంబర్.20(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా సాసాల రాజారాం ఉపాధ్యక్షులుగా సాసాల మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శిగా మూదాం నారాయణ కార్యదర్శిగా సాసల చిన్న మల్లేశం జాయింట్ సెక్రటరీగా ససాల రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## కె డి సి సి బి పర్సన్ ఇన్ ఛార్జిగా పమేలా సత్పతి బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 20( ప్రజాజ్యోతి):**కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పర్సన్ ఇన్ చార్జిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఉన్న పాలకవర్గాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో కేడీసీసీబీ పర్సన్ ఇన్చార్జిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు.



## సుద్దాల సర్పంచ్ సంపత్‌కు ఘన సన్మానం

**సుల్తానాబాద్, డిసెంబర్ 20: (ప్రజా జ్యోతి):**సుద్దాల గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన సంపత్‌ను మాజీ ఏఎంసీ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంపత్ నాయకత్వం కీలకంగా మారుతుందని కమల దయాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని సర్పంచ్‌గా ఎన్నికైన సంపత్ గ్రామానికి మంచి పరిపాలన అందిస్తారని, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలని సూచించారు. సుద్దాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.



## వేములవాడ లో రైస్ మిల్లు సీజ్

**వేములవాడ, డిసెంబర్ 20: ప్రజాజ్యోతి :**వేములవాడ మున్సిపల్ పరిధి లోని శ్రీఆంజనేయ రైస్ మిల్లును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు శనివారం సీజ్ చేశారు. గత ఖరీఫ్ సీజన్ లో 22వేల 213క్వింటాళ్ల ధాన్యం దించుకోగా, ఇంతవరకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వలేదని, నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో జిల్లా సివిల్ సప్లైస్ ఆధికారి చంద్రప్రకాష్ ఈ సందర్భంగా తెలిపారు.



## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 20( ప్రజాజ్యోతి):** జనవరి మాసంలో నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, పోలీస్ విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా ఉంటూ మాస ఉత్సవాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు సమన్వయంతో నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. గత ఏడాది గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకున్న చర్యలు వివరించాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం గత ఏడాది 2800 మంది విద్యార్థులు ట్రాఫిక్ పార్కును సందర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. ఆర్టీసీ, పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీసీ ఆర్.ఎం రాజు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటిన ముదిరాజులు

**- గెలిచిన సర్పంచులకు, వార్డు సభ్యులకు సన్మానం**

**-కోనరావుపేట మండలంలో 5 సర్పంచ్లు,1 ఉప సర్పంచ్,15 వార్డు సభ్యులు**



**కొనరావుపేట: డిసెంబర్.20(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్త చాటి గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్,వార్డు సభ్యులను తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో ఘన సన్మానం.... కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్,వార్డు మెంబర్స్ గా విజయం సాధించిన ముదిరాజ్ కుల అభ్యర్థులను తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శాలువాతో సత్కరించారు.సర్పంచ్ గా ఎన్నికైన వారిలో 1) మస్కూరి కాశీరామ్ ( కోనరావుపేట)2) అంబటి చైతన్య-శేఖర్(శివంగలపల్లె ) 3)వంకాయల గౌతమి-ప్రశాంత్ (కొండాపూర్) 4 బోయిని దేవరాజు(మల్కాపేట) 5)జిన్నా అనూష- అనిల్ (పల్లిమక్త ), 6) మానుక సత్యం ఉప సర్పంచ్ ( నిమ్మపల్లి ) ,జెట్టి హన్మండ్లు, చీకటి మధు,చింతల పరశురాము , రేగుల పద్మ, అర్జున్,నరేష్ , రాజు తదితరులు గ్రామాల్లో మొత్తం 5 సర్పంచ్లు,1 ఉప సర్పంచ్,15 వార్డు సభ్యులు విజయం కైవసం చేసుకున్నారు.కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్నాల్ అనిల్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజు సామాజిక వర్గం ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉందని,కానీ నేడు స్థానిక ఎన్నికల్లో భాగంగా మండలంలోనే భారీగా సర్పంచ్,వార్డు స్థానాలు ముదిరాజ్ నాయకులు కైవసం చేసుకోవడం రాజకీయంగా ఒక మెట్టు ఎక్కడమే అని ఇది చాలా గొప్ప విషయం అని అన్నారు.అలాగే రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా తమదైన శైలిలో అడుగులు వేసి భారీ స్థానాలు కైవసం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు పండుగ స్వామి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కిసారి శ్రీనివాస్,జిల్లా ముదిరాజు సంఘం ప్రధాన కార్యదర్శి సరుగు నరేష్ ముదిరాజ్, ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు అంజయ్య ముదిరాజ్,కనకయ్య ముదిరాజ్,యువ నాయకులు ఉత్తమ్ శేఖర్ ముదిరాజ్,గండి నరేష్ ముదిరాజ్,వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు,మహిళలు,పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన మహాత్మనగర్ సర్పంచ్ పొన్నాల సంపత్

**తిమ్మాపూర్ డిసెంబర్ 20 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని బోనాల వెంకటేష్ సూర్య దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇంచార్జ్, బోనాల మల్లికార్జున్ ఆంధ్రప్రభ కరీంనగర్ జిల్లా బ్యూరో ఇన్చార్జ్ వారి గృహము లో శనివారం అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించగా తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్నారు. పూజకు వచ్చినటువంటి మంత్రిని ఇటీవల ఎన్నికైనటువంటి మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్ కలిశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పొన్నాల తిరుపతి, సోమయ్యగారి అశోక్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పెద్దపల్లి పట్టణం లోని జెండా రోడ్డు వద్ద మహేష్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్-20:** యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లచ్చని అన్నారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ. ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలి

**-ప్రతి షాప్ వద్ద హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉండాలి-ఆయిల్ పామ్ లక్ష్యం చేరుకోవాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ – 20( ప్రజాజ్యోతి ):** రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్‌లి పై విస్త ృత అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ లక్ష్యం తదితర అంశాలపై జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలతో సమీక్ష సమావేశం జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకునేలా చూడాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఫెర్టిలైజర్ యాప్ వివరాలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, అలాగే హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, పీఏసీఎస్ లలో ఎరువుల విక్రయాలు, నిలువ, ఎంత స్టాక్ ఉందో రోజూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ లక్ష్యం చేరుకోవాలి. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులను కలిసి ఆయిల్ పామ్ సాగుతో లాభాలను వివరించాలని, సబ్సిడీలు, ప్రోత్సహకాలు, పంట ఉత్పత్తులకు మద్దతు ధర, అందుబాటులో ఫ్యాక్టరీ ఉందని విషయాలు తెలుపాలని, సాగుతో లాభాలు తెలియజేసి సాగు విస్తీర?ం పెంచాలని సూచించారు. పలువురు వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలు ఆయిల్ పామ్ పెంపునకు క ృషి చేస్తుండడంతో వారిని అభినందించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులకు జిల్లాలో ఇప్పటికే పంట ఉత్పత్తులు వచ్చిన రైతుల క్షేత్రాలు చూపించాలని, అలాగే సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుపై పీఏసీఎస్ లలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓలు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. **రైతులకు ఉత్తమ సేవలు అందించాలి:** వేములవాడ,నాంపల్లి, గంభీరావుపేట, అల్మాస్పూర్, సనుగుల, ఇల్లంతకుంట పీఏసీఎస్ లు ఎఫ్ పీ ఓ లకు ఎంపిక కాగా, ఆయా పీఏసీఎస్ ల బాధ్యులను అభినందించారు. రైతులకు ఉత్తమ సేవలు అందిస్తూ వ్యాపారంలోనూ వ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామక ృష? తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్**




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 20( ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, వి బి జి రాంజీ పేరుతో కొత్త చట్టం చేసిందని, దేశ పేద ప్రజల పొట్ట కొట్టడమే దేశభక్త అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రశ్నించారు. శనివారం రోజున స్థానిక గీతా భవన్ చౌరస్తాలో (వికసిత్ భారత్ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ)విబిజి రాంజీ చట్టాన్ని నిరసిస్తూ బిల్లు ప్రతులను దహనం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ, కేంద్రం తీసుకొస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వామపక్షాల పోరాటంతో సాధించుకున్న చట్టమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ పేద ప్రజల పొట్టగొట్టడమే కాకుండా పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టం తీసుకొచ్చిందని విమర్శించారు. వ్యవసాయ కూలీల పని దినాలను,వేతనాన్ని పెంచి,ఉపాధికి గ్యారెంటీ ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం, అందుకు భిన్నంగా పేర్లను మార్చి పని దినాల సంఖ్యను తగ్గించి, నిర్వహణ భారాన్ని రాష్ట్రాలపై మోపుతామనడం అన్యాయం అన్నారు. దేశంలో మౌళిక సదుపాయాల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని ప్రజలందరూ ముక్తకంఠతో వ్యతిరేకించాలని కోరారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడేందుకు ప్రజలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కోనేటి నాగమణి, డి నరేష్ పటేల్, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, కాంపెల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, కనకరాజు, రాకేష్, శివ, మహేష్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 20( ప్రజాజ్యోతి):** నూతనంగా నిర్మిస్తున్న శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ (సుడా) కార్యాలయ భవన నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లో శనివారం రోజు వన్ టౌన్ చౌరస్తా సమీపంలో శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ భవన నిర్మాణం పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పిల్లర్, పూనాది నిర్మాణం పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... సుడా కార్యాలయ భవనాన్ని ఇచ్చిన డిజైన్ ప్రకారం నిర్మాణం చేయాలన్నారు. భవన నిర్మాణం లో నాణ్యత పాటించేలా చర్యలు తీస్కోవాలన్నారు. కాంట్రాక్టర్ చేపడుతున్న ప్రతి పని పై ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, సుడా డీఈ రాజేంద్రప్రసాద్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ మూవీస్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 20:** షార్ట్ మూవీస్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఎన్నికలు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా పలు పదవులకు నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ప్రెసిడెంట్‌గా రాపెల్లి కుమార్ పటేల్, జనరల్ సెక్రటరీగా పూరెల్ల గురుమూర్తి, ట్రెజరర్‌గా తుమ్ పద్మలను ఎంపిక చేశారు. స్పెషల్ అడ్వైజర్‌గా ముద్దం వర్మ, వైస్ ప్రెసిడెంట్లుగా పి.ఎన్.పటేల్, ఆడగిరి శ్రీనివాస్, జక్కుల స్వప్నలను నియమించారు.జాయింట్ సెక్రటరీగా కొమ్మ ధనరాజ్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రహీం, కొల్లూరీ ప్రసాద్, సెక్రటరీలుగా గోలి రాజశేఖర్, చెల్మల స్వరూప రాణిని ఎన్నుకున్నారు.కమిటీ ఛైర్మెన్‌గా తార ఆర్ట్స్ అధినేత సంకే రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎస్సీ సర్పంచులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**గెలిపించిన ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలి:**

**దళిత సంఘాల నాయకులు**



**సుల్తానాబాద్ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో గెలుపొందిన సర్పంచులు గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, తమపై నమ్మకంతో ఓట్లు వేసిన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు సూచించారు.మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, అంబేద్కర్ సంఘాల సీనియర్ నేతలు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సంకనపల్లి లక్ష్మయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, రిటైర్డ్ హెచ్ఎం ఆర్నకొండ నరసయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిలక రాజేశం శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు.సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో ఎన్నికైన ఓగుల పూజ రాజేందర్‌ను ఆయన నివాసంలో కలిసి బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నీరుకుల్ల గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన కాంపల్లి సతీష్‌ను నీరుకుల్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శాలువాతో సత్కరించారు. తొగర్రాయి గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన చిలుక స్రవంతి సతీష్‌ను ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో గెలిచిన సర్పంచులు అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా పారదర్శకంగా పాలన సాగించాలని సూచించారు.భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ఫలాలతో నేడు ఎస్సీలు ప్రజాప్రతినిధులుగా ఎదుగుతున్నారని, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సర్పంచులు తమ ఐదేళ్ల పదవీకాలాన్ని సద్వినియోగం చేసుకొని నిరంతరం గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని వారు పిలుపునిచ్చారు.

## మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్‌కు అదనపు డీసీపీ నివాళి



**పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి),డిసెంబర్ 20:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ ఆరోగ్య సమస్యల కారణంగా మృతి చెందడంతో, అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గోదావరిఖని ఐబీ కాలనీలోని నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజేంద్ర ప్రసాద్ 1992 బ్యాచ్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై సుమారు 33 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో నిబద్ధతతో, నిజాయితీతో ప్రజా సేవలో అహర్నిశలు శ్రమించారని అన్నారు. విధిని ధర్మంగా భావించి ప్రజల భద్రత కోసం పనిచేశారని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం పోలీస్ శాఖకు, కుటుంబ సభ్యులకు, సహచరులకు తీరని లోటు అని పేర్కొన్నారు. వారి సేవలను చిరస్థాయిగా స్మరించుకుంటామని, కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున అంత్యక్రియల కోసం రూ.30,000 చెక్కును అదనపు డీసీపీ కుటుంబ సభ్యులకు అందజేశారు.డీసీపీ వెంట పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతల కష్టాలు తీర్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



**ఎన్టి పి సి ,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 20:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను రాజులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని రామగుండం కార్పొరేషన్ ఒకటో డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ అన్నారు. శనివారం మేడిపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫెర్టిలైజర్' యాప్ ద్వారా యూరియాను సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చారని, గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు తొలగాయని తెలిపారు. యాప్ ద్వారా స్టాక్ వివరాలు తెలుసుకోవడంతో దళారుల మోసాలకు అడ్డుకట్ట పడిందన్నారు. రైతులకు ఇలాంటి సౌకర్యం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు మేడిపల్లి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె. శ్రీకాంత్, సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్, రవికంటి నాగరాజు తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ బల్మూరి కి వినతి



**జమ్మికుంట, డిసెంబరు 20 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 17వ వార్డు ప్రజలు వరద భూగర్భ కాలువ నిర్మించాలని ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్ కి వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఓపెన్ డ్రైన్ ద్వారా వరద నీళ్ళు వెళ్ళేవని, ప్రస్తుతం జన నివాసాలు పెరిగి జమ్మికుంట పట్టణంలోని కృష? కాలని, ఎంప్లాయిస్ కాలని, 467 ఎస్ టి కాలని మొత్తం వరద నీరు రైల్వే ట్రాక్ కింద నుండి కొత్తపల్లి 17 వ వార్డులో నుండి పోవటం ద్వారా వరద ఉదృతి పెరిగి ఇళ్లలోకి నీరు చేరిన గత పాలకులు, అధికారులు భూగర్భ నాలల పెద్దవిగా ఏర్పాటు చేయలేదని, అలా కాకుండా మళ్ళీ ఓపెన్ నాలను ఏర్పాటు చేస్తున్నారని దాని ద్వారా ఈగలు, దోమలు ఏర్పడి ప్రాణాపాయ పరిస్థితి వస్తుందని వారు పేర్కొన్నారు.. భూగర్భ నాల ఏర్పాటు చేస్తే వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు రాకుండా రోగాల బారినుండి ప్రజలను కాపాడాలని అడ్వొకేట్ దూడపాక శ్రీనివాస్ వార్డు ప్రజలతో వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్ సానుకూలంగా స్పందించారు.. అనంతరం దూడపాక శిరీషా - శ్రీనివాస్ ఎమ్మెల్సీ వెంకట్ కి ఎంబ్రాయిడింగ్ ద్వారా వేసిన చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం పాషా, మాలిక్ పాషా, వార్డు ప్రజలు విజయ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలు ప్రజలు నమ్మరు

- మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ ల గెలుచుకుంది
- అభివృద్ధి పనులు ప్రతిపక్షాలకు కనిపించడంలేదా
- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆగ్రహం



**?చిగురుమామిడి: డిసెంబర్,20 ( ప్రజా జ్యోతి):** మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలను సాకుగా చూపుతూ కాంగ్రెస్ బలహీనపడిందని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. చిగురుమామిడి మండలంలో విపక్షం కంటే అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకున్న విషయాన్ని మార్చిపోవద్దని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చిగురుమామిడి మండలం నుంచే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రజలు భారీ మెజార్టీ అందించారని,గ్రామ స్థాయి ఎన్నికల్లో స్థానిక అంశాలు, వ్యక్తిగత సంబంధాలు ప్రభావం చూపుతాయని, వాటిని రాజకీయంగా వక్రీకరించడం తగదన్నారు. ?రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు తనపై బురదజల్లుతున్నారని, తనపై వస్తున్న అవినీతి ఆరోపణలు పూర్తిగా నిరాధారమని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏ అధికారిక విచారణలోనూ ఎలాంటి అక్రమాలు నిరూపితం కాలేదని, కార్యకర్తల్లో గందరగోళం స ృష్టించేందుకే ప్రత్యర్థులు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో మండలంలో మార్కెట్ యార్డులు, రహదారుల అభివ ృద్ధి వేగంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని వివరించారు. మంత్రికి, తనకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల్లో వాస్తవం లేదని, తామంతా సమన్వయంతోనే పని చేస్తున్నామని చెప్పారు. ?ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం కేవలం రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నదేనని ఆయన విమర్శించారు. “చేయి చేజారింది” అంటూ ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను కార్యకర్తలు నమ్మవద్దని కోరారు. ప్రజలు అభివ ృద్ధి వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తన సత్తా చాటుతుందని తిరుపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు,ఉల్లంపల్లి సర్పంచ్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరుశురాములు, ఎండి కుత్బుద్దీన్, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గొట్టే రఘు బాబు తదితరులు ఉన్నారు.

## పాఠశాల సముదాయం సమావేశాన్ని సందర్శించిన ఆర్జెడి





**జమ్మికుంట, డిసెంబరు20 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో ప్రాథమిక స్థాయిలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆర్జెడి సత్యనారాయణరెడ్డి శనివారం సందర్శించారు. ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ టెస్ట్ ల గురించి సలహాలు సూచనలు అందించారు. సమావేశంలో చర్చించిన విషయాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి వారిని కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్, ఆర్ పి లు రజాక్ పాషా, నాగరాజు, సరిత, ప్రవీణ, రాహుల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటాలి

### మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్

**చొప్పదండి, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం ఆయన చొప్పదండి మండలానికి చెందిన గ్రామాల బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లకు, ఉపసర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెలుబడ్డ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి సమాధానం ప్రజలు ఇచ్చారని, ప్రతి పల్లెలో కేసీఆర్ పాలననే శ్రీరామరక్షని ప్రజలు గ్రహించారని అన్నారు. రానున్న రెండేళ్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమమే అని,సర్పంచి ఎన్నికలలో ప్రజలు మరోసారి గులాబీ పార్టీ కి పట్టం కట్టారని, రాబోవు జెడ్పిటీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెల్లాలని కార్యకర్తలకు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరచిన నూతనంగా ఎన్నికైన సర్పంచి, ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, ప్రజలకు సుపరిపాలన అందించాలని, ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేశారని వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రజాప్రతినిధిగా ముందుండాలని అన్నారు. ఓడిపోయిన బిఆర్ఎస్ సర్పంచులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా రాబోవు ఎన్నికలకు మరింతశక్తివంతంగా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సామూహిక ధ్యానానికి హాజరుకండి



**చొప్పదండి ,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు చొప్పదండి వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సామూహిక ధ్యానం కార్యక్రమానికి ఆసక్తి కలవారు సకాలంలో హాజరు కావాలని సామూహిక ధ్యానమండలి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## పాఠశాలలో పోషకాహార దినోత్సవం ఘనంగా నిర్వహణ



**కోనరావుపేట:డిసెంబర్.20(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం మంగళ్లపల్లె గ్రామం లోని పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు అనంతరం పోషకాహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోషకాహారం ఆరోగ్యకరమైన శరీర వికాసానికి, మేధస్సు అభివ ృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల గురించి వివరించారు. విద్యార్థులు ప్రదర్శనలు, నినాదాల ద్వారా పోషకాహార సందేశాన్నిచారు.

## గూడూరు గ్రామ నూతన సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన కేటీఆర్



**ముస్తాబాద్, డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చీటీ సునీత%--%వెంకటనర్సింగరావు, ఉపసర్పంచ్ ప్రభాకర్‌తో పాటు వార్డు సభ్యులు వంగూరి లావణ్య%--%కిషన్, ఏదునూరు శ్రీలత%--%శ్రీనివాస్, పొందుర్తి స్వాతి%--%కళ్యాణ్, వంగూరి దిలీప్ తదితరులను శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివ ృద్ధికి క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహాసభలకు ఆహ్వానం పట్ల హర్షం



**చొప్పదండి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్ర ప్రదేశ్ తరపున గుంటూరులో జనవరి 3,4,5 తేదీలలో జరుగబోయే 3వ ప్రపంచ తెలుగు మహాసభలు-2026లో చిత్రకళ ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా తమ విద్యాలయ ఆర్ట్ టీచర్ గోక నాగేశ్వర రావును ఆహ్వానించడం పట్ల ప్రిన్సిపాల్ కె. బ్రహ్మానంద రెడ్డి శనివారం హర్షం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావును విద్యాలయ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, నవోదయ విద్యాలయ విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

### రాజారాం పల్లి గ్రామంలో విషాదం

**ధర్మారం,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన మంతెన నగేష్ (49) గురువారం తన అత్తగారి గ్రామమైన ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామానికి భార్య లావణ్యతో కలిసి ఓ కార్యక్రమానికి వెళ్లాడు.నగేష్ కు గత ఆరు నెలల క్రితం నుండి హైబీపీతో మెదడులో రక్తం గడ్డకట్టి చికిత్స పొందుతున్నాడు.దీనివల్ల అతడు తరచూ నిద్ర లేమితో బాధ పడేవాడు.చామనపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం నిద్ర నుండి లేచి బహిరూమీకి వెళ్ళొస్తానని భార్య లావణ్య కు చెప్పి తన సొంత ట్రాలీ ఆటోలో బొట్లవనపర్తి గ్రామ శివారుకు వెళ్లి నిద్రలేమి వ్యాధి భరించలేక అక్కడ పురుగుల మందు త్రాగాడు. నగేష్ ఇంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు అతని కోసం పలు గ్రామాలను గాలించగా నగేష్ బొట్లవనపర్తి గ్రామ శివారులో ఉన్నట్లు తెలుసుకున్న నగేష్ బావమరిది సుందరగిరి చంద్రయ్య అతన్ని అంబులెన్స్ లో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స చేయిస్తుండగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మ ృతి చెందాడు.నగేష్ భార్య మంతెన లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేశారు.కాగా మ ృతునికి భార్య,ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.అందరితో కలిసిమెలిసి ఉండే నగేష్ మ ృతి పై రాజారాం పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.నగేష్ అంతిమయాత్రలో స్థానిక సర్పంచ్ సంఘ రమేష్,మాజీ ఎంపీటీసీ మల్లేశంతో పాటు ఆయన బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా కుంటెల్లి నాగరాజు



**కోనరావుపేట: డిసెంబర్.20(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు హాజరై ఈ సమావేశంలో ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సుద్దాల సర్పంచ్ కుంటెల్లి నాగరాజు(బిఆర్ఎస్) ఉపాధ్యక్షులుగా అజ్మీర తండా సర్పంచ్ అజ్మీర జయరాం(బిజెపి)జనరల్ సెక్రెటరీగా వట్టి మల్ల సర్పంచ్ గుండా వెంకటేష్ గౌడ్(బి ఆర్ఎస్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందరరేగాగ్రామాల అభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయం పెంపొందించడం ఫోరం ప్రధాన లక్ష్యమని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాల సమగ్ర అభివ ృద్ధికి క ృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు..

## సింగిల్ విండో పాలకవర్గ ఇన్చార్జిగా షఫీ యుద్దీన్

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల లోని తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట, అల్మాస్పూర్ సింగిల్ విండో పాలకవర్గం రద్దు చేస్తూ కోపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్స్పెక్టర్ షఫీ ఉద్దీన్ నియమితులయ్యారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం పేదలకు పండ్ల పంపిణీ చేసిన బీజేపీ యువత




**( ప్రజా జ్యోతి ):ముస్తాబాద్: డిసెంబర్ 20:**
ఇటీవల జరిగిన ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వర రెడ్డి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడంతో స్థానిక యువత హర్షం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా శనివారం గంభీరావుపేట మండలంలోని ఒక స్వఛరేద సంస్థలో నివసిస్తున్న పేదలు, వ ృద్ధులు, అనాధలకు ముస్తాబాద్కు చెందిన బీజేపీ యువకులు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, ముస్తాబాద్ మండలంలోనే మేజర్ గ్రామపంచాయతీని బీజేపీ అత్యధిక మెజారిటీతో గెలుచుకోవడం శుభసూచకమని పేర్కొన్నారు. నేటి నుంచి ముస్తాబాద్ గ్రామపంచాయతీకి మంచి రోజులు ప్రారంభమయ్యాయని అన్నారు.కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి అండదండలతో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని అభివ ృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ముందుండి నాయకత్వం వహిస్తారని తెలిపారు. గతంలో ఆయన ముస్తాబాద్ మండలంలో జెడ్పీటీసీగా చేసిన సేవలు మరువలేనివని అన్నారు.అదే తరహాలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ఘన విజయానికి సహకరించిన మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్వఛరేద సంస్థ నిర్వాహకులు మలుగారి నర్సాగౌడ్తో పాటు బీజేపీ నాయకులు ఎదునూరి గోపి, రంజాన్ వెంకటేష్, దీటి రాహుల్, అబ్రమేని అరుణ్ కుమార్, గంగల రాజేష్, పర్స అఖిల్, బండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## పత్తిపాక పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

### ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను తినాలి

**ధర్మారం, డిసెంబర్20( ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉదయం పేరెంట్ టీచర్ మీటింగ్ లో భాగంగా ఫుడ్ పెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోషకాలతో కూడిన సర్వపిండి,అట్లు,జొన్నరొట్టె,నువ్వులలడ్డులూ,పల్లిపట్టీలు,చపాతీలు , చిక్కుడు గుడాలు,ఆవిరి కుడుములు వంటి రుచికరమైన వంటకాలను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు.వివిధ రకాల ఆహారపదార్థలను తాయారుచేయు విధానం గురించి వివరించారు.దాదాపు యాభైమంది విద్యార్థులు ఈ ఫుడ్ పెస్టివల్ లో పాల్గొని పాఠశాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పత్తిపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్ మానేసి ఇంట్లో తయారు చేసుకొనే పోషకాలతో కూడిన




ఆహరపదార్థలనే తినాలని సూచించారు.తద్వారా విద్యార్థులు ఆరోగ్యంతో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,అమ్మ ఆదర్శపాఠశాల ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ, ఉపాధ్యాయులు గండ్రాతి శ్రీలత, అనుమల్ల శారద, సిరిపురం సునిల్, చెక్కపల్లి అరుణశ్రీ,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత డ్రైవింగ్ ద్వారా రహదారి ప్రమాదాలు తగ్గించాలి

### : మంత్రి పొన్నం ప్రభాకర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, డిసెంబర్ 20:**
రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రహదారి భద్రత మాసోత్సవాల సందరరేలో జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రతా నియమాలు ప్రతి వాహనదారుడు పాటించాల్సిన ముఖ్యమైన విధానాలు అని తెలిపారు. ప్రతిరోజూ రహదారిలో పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని, సీట్బెల్ట్, హెల్మెట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చని అవగాహన కల్పించారు.మాసోత్సవాల సందరరేగా పాఠశాల స్థాయి నుంచి ప్రజల వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న రహదారులను గుర్తించి ప్రత్యేక పటిష్ట చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. రామక ృషా?రావు సమావేశంలో మాట్లాడుతూ, రోడ్డు భద్రత కార్యక్రమాలను నెల రోజులలో పరిమితం చేయకుండా, రెగ్యులర్ గా నిర్వహించి అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు.
ఈ కార్యక్రమంలో రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్ %ు% బీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, డిసెంబరు20 ( ప్రజాజ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను సన్మానించాడానికి హుజురాబాద్ నియోజకవర్గం కి హాజరైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను మడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందకుంట లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.. శనివారం ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సీతారాములచంద్రస్వామి కళ్యాణ మండలంలో నూతన సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, గంగారపు రఘుబాబు, అంబాల రాజు, చెన్నబోయిన రమేష్, ఒగ్గు కుమారస్వామి,



నాగపూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 31 లోగా దివ్యాంగ విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ -20:** జనవరి 31 లోగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న దివ్యాంగ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి వేణుగోపాల్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు తో పాటు కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం ,ఆదాయ ధ్రువీకరణ, పత్రం ఆధార్ కార్డు, 2 పాస్ సైజు ఫోటోలు ( అంగ వైకల్యం



కనిపించినట్లు) ,వైద్యధ్రువీకరణపత్రం, ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆన్‌లైన్‌లో ద్వారా దరఖాస్తు చేసుకొని, ఆ దరఖాస్తు ప్రింట్ తో పాఠశాల యొక్క ప్రభుత్వ గుర్తింపు పత్రం జత పరిచి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు సమర్పించాలని, ఇతర వివరముల కోసం 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రశంస పత్రం అందుకున్న తాసిల్దార్ కు ప్రత్యేక అభినందనలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్-20:** ప్రజావాణి రెండో వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచిన కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించిందని, భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబర్చాలని, పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం లో ముందంజలో ఉందని,



ప్రశంసిస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లకు సన్మానం

**కలెక్టర్ చేతుల మీదుగా అనుభవ ధృవీకరణ పత్రాల అందజేత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 20:** పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గత మూడు నెలలుగా అంకితభావంతో వాలంటీర్లుగా సేవలందించిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఘనంగా సన్మానించారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వాలంటీర్లు కే. స్వాతి, డి. సుజాత, జి. సరోజన, కె. రాజేంద్ర ప్రసాద్‌లకు శాలువాలు కప్పి సత్కరించిన కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ తరపున అనుభవ ధ్ృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే విధంగా మరిన్ని వినూత్న



కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సామాజిక సేవలో ట్రస్ట్ పాత్ర మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.సామాజిక సేవకు అంకితమైన యాదవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ, ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్. ఎస్ మండల అధ్యక్షులు

**పోతి పెద్ది కిషన్ రెడ్డి..**

**ముత్తారం డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి):**మండలంలోని ఓడేడు



గ్రామానికి చెందిన మేడిపల్లి రాధమ్మ ఇటీవల మరణించగా రాధమ్మ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుమారులు మేడిపల్లి తిరుపతి, రమేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముత్తారం మండల బి.ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,తో పాటు షేర్ స్వామి, పాల్గొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు కట్ల శ్రీనివాస్, అల్లాడి అశోక్ రావు గోత్రాల సదానందం, జంపయ్య, ఎండి ఇసు, ధర్మ తేజ, సాగర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం దరఖాస్తులు

**-జనవరి 19లో ఆన్‌లైన్ సమర్పణ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 20:** ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్‌షిప్/ఆర్థిక సహాయం పొందడానికి అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు జనవరి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు శనివారం తెలియజేశారు.వీరు ఫిబ్రవరి 20 లోపు సంబంధిత సర్టిఫికెట్లతో (మూడు జతల జిరాక్స్ ప్రతులు) జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలి. ఈ పథకం భారతదేశం పేద మైనారిటీ విద్యార్థులకు, అమెరికా, యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీల్లో చదువుతున్న విద్యార్థులకు వర్తిస్తుంది.అర్హతకు ఇంజనీరింగ్ లో 60% మార్కులు, పి.జి. చదువులో 60% మార్కులు, డాక్టరేట్ చదువులో అడ్మిషన్ పొందిన విద్యార్థులు చెందుతారు. కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలలోపు ఉండాలి. ఎంపికైన విద్యార్థులకు రెండు విడతల్లో 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మరియు 60,000 రూపాయల వరకు విమాన ఛార్జీలు చెల్లించబడతాయి.విద్యార్థులు పూర్తి వివరాలకు మరియు ఆన్‌లైన్ దరఖాస్తుకు వెబ్‌సైట్ www.telanganaepass.cgg.gov.in చూడవచ్చని అధికారి సూచించారు.

# కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్ లో "పైసా పైలం" కార్యక్రమం

**చొప్పదండి, డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల




పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని క ృష?వేణి టాలెంటెడ్ స్కూల్ లో ' పైసా పైలం' కార్యక్రమాన్నినిర్వహించారు.ఈసందర్భంగామాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, సైబర్ నేరాలను నివారించడమే తమ లక్ష్యం అన్నారు. బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్, లోన్ మోసాలు , ప్రకటనల మోసాలు, ఆన్‌లైన్ భద్రతల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతకాలంలో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువగా వాడుతున్నారని, వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లోన్ ఇప్పిస్తామని ఫోన్ చేసి సంప్రదిస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం ఆధార్, పాన్‌కార్డు ఇతర వివరాలు తెలుపవద్దని అన్నారు.కార్యక్రమం ద్వారా నేర్చుకున్న ప్రతిఒక్కరూ మిగతా వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కి కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి. విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చంద్రమౌళి సంతాప సభ

**రామగిరి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గుండ చంద్రమౌళి 12వ రోజు సంతాప సభను సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా నేత్రదానం చేసిన చంద్రమౌళి గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి కుటుంబ సభ్యులకు సన్మాన పత్రం అందజేశారు. ఈ సభలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ సాన



రామకృషా?రెడ్డి, సభ్యుడు నూక రమేష్ పాల్గొన్నారు.

# బాలవికాస సహకారంతో రాజాపూర్‌లో మినరల్ వాటర్ ప్లాంట్

**రామగిరి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :**
రాజాపూర్ గ్రామ ప్రజలకు రక్షితమైన శుద్ధ తాగునీరు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ బాలవికాస సేవా విభాగాన్ని సంప్రదించారు. ఈ మేరకు బాలవికాస సంస్థ రాజాపూర్ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ సందరరేగా సర్పంచ్ భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ బాలవికాస సహకారంతో గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా బాలవికాస ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రాంచందర్



రావు, రాజాపూర్ జీపీ వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 20:**
పెద్దపల్లి మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా క్రిస్మస్ కేక్ కట్ చేసి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాప పరిహారం కోసం త్యాగం చేసి లోక రక్షకుడిగా నిలిచారని అన్నారు. స్వేఛ్ఛ, సమానత్వం, ప్రేమ, కరుణ, దయ, జాలి వంటి మానవీయ విలువలను ఏసుక్రీస్తు తన శిష్యులకు బోధించారని తెలిపారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలనే సందేశం క్రిస్మస్ సారాంశమని పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ ఏ ఒక్క దేశానికి, కులానికి లేదా వర్గానికి చెందినది కాదని, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలు ఐక్యతతో జరుపుకునే మహోత్సవమని డా. శ్రీధర్




అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. విజయ్ కుమార్, డాక్టర్లు రవీందర్, వినయ్, ప్రవళిక, అనూష రెడ్డి, హెడ్ స్టాఫ్ నర్స్ వాసంతి, భారతి, రుద్రమదేవి, శ్వేత శైలజ, సరస్వతి, స్వప్న, సౌజన్య, శ్రీలక్ష్మి, అనిత, సామంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన రామకృషా?పూర్ సర్పంచ్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ బల్మూరి**



**వీణవంక, డిసెంబర్20 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సమక్షంలో యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వీణవంక మండలం రామకృషా?పురం సర్పంచ్ త్రివేణి- రాజు కాంగ్రెస్‌లో చేరారు. బల్మూరి వెంకట్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ త్రివేణి మాట్లాడుతూ... కాంగ్రెస్ అభివృద్ధి పథకాలు గ్రామ ప్రజలకు అందించడం కోసం, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరినట్లు ఆమె తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని అర్హులందరికీ అందించేలా పనిచేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ



**చొప్పదండి, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):**
చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం తొడుపునూరి లక్ష్మయ్య పుట్టినరోజు సందరరేగా 40 మంది హమాలీ కార్మికులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా రీజియన్ చైర్మన్ జితేందర్ మాట్లాడుతూ చలికాలం లో చలికి ఇబ్బంది పడుతున్న హమాలీ కార్మికులకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్,జోన్ చైర్మన్, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, క్యాబినెట్ సభ్యులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**చొప్పదండి, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** చొప్పదండి కి చెందిన



ఎలిగేటి అంజవ్వ (80) అనే వృద్ధురాలి అంత్యక్రియలకు రామకృష? సేవా సమితి సభ్యుడు పైడ మహేష్ రు.5,000 ఆర్థిక సాయాన్ని శనివారం ప్రకటించారు. కాగా సాయాన్ని మండల విహెచ్పి అధ్యక్షుడు పడకంటి కృష? మృతురాలి బంధువులకు అందజేశారు.

# ఉన్నత విద్యలు చదివి ప్రయోజకులు కావాలి

**చొప్పదండి ,డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని



సమీకృత వసతి గృహాన్ని జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యాం శనివారం సందర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ వచ్చాక బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందించే అన్ని వసతులను విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత విద్యలు చదివి ప్రయోజకులు కావాలని కోరారు.

# గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

**చొప్పదండి, డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజల్వన తో ప్రారంభించారు.పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ మాట్లాడుతూ ధ్యానం అనేది మనసును శాంత పరిచి తమలో దాగి ఉన్న అనంతమైన శక్తి మూలాన్ని గుర్తిస్తుందని అన్నారు. ధ్యానం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# వాగొడ్డురామన్నపల్లి సర్పంచ్ ఎన్నికపై కలెక్టర్ కి పిర్యాదు

**సర్పంచ్ అభ్యర్థి ఇంట్లో బస చేసిన ఆర్ ఓ -రిటర్నింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలి**

**సర్పంచ్ అభ్యర్థులు స్వప్న, విజయలక్ష్మి**

**జమ్మికుంట, డిసెంబరు20 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం వాగోడ్డు రామన్నపల్లి సర్పంచ్ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి ఏక పక్షంగా వ్యవహరించి తమ ఓటమికి కారణం అయ్యారని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కారింగుల స్వప్న తో పాటు మరో సర్పంచ్ అభ్యర్థి నరేడ్ల విజయలక్ష్మి శనివారం కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఎన్నికల నియమాలకు విరుద్ధంగా సర్పంచ్ అభ్యర్థి చింతం శ్రీలత ఇంట్లో ఎన్నికల ముందు రోజు బస చేసి ఆమె



ఎన్నిక కు సహకరించారని వారు ఆరోపించారు. ఎన్నికల కౌంటింగ్ సమయంలో సర్పంచ్ అభ్యర్థి చింతం శ్రీలత గెలుపు కోసం పని చేశారని ఆరోపించారు. రీ కౌంటింగ్ కోసం అభ్యర్థించగా అధికారులు నిరాకరించారని అన్నారు. సుమారు 200మంది ధర్నా చేయగా పోలీసులు ధర్నా విరమించేలా చేశారని తెలిపారు. మళ్ళీ రీ కౌంటింగ్ చేసి మాకు న్యాయం చేయాలని, రిటర్నింగ్ అధికారి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు..

# డబ్బు క్లెయిమ్ చేసుకునేందుకు అవగాహన శిబిరాలు

**లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేశ్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 20:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు 'మీ డబ్బు %--% మీ హక్కు' అనే అంశంపై శనివారం కలెక్టరేట్‌లో అవగాహన శిబిరాన్ని నిర్వహించినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేశ్ తెలిపారు.బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా తదితరాలకు సంబంధించిన నిధులను తిరిగి పొందే అవకాశాన్ని కల్పించేందుకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను ఆర్బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.ఆర్థిక సంబంధిత సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ప్రజలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. డిసెంబర్ 20న నిర్వహించిన అవగాహన శిబిరాన్ని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అపర? రెడ్డి (డీజీఎం %డ% ఆర్ఎం), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బి. బాలనాగు (ఆర్ఎం) తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఎం.డి. ఇంతియాజ్ అలీ (ఏజీఎం) కేడీసీసీ, ఇండియన్ బ్యాంక్, ఎల్ఐసీ ప్రతినిధులు, ఇతర జిల్లా కోఆర్డినేటర్లు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

**- కర్మ ఫలితాన్ని ప్రతి ఒక్కరూ అనుభవించాల్సిందే**

**- తిరుప్పావై ప్రవచనంలో సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు**







**కోరుట్ల,డిసెంబర్ 20 ప్రజాజ్యోతి:** పవిత్ర ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ గోదాదేవి, రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో తిరుప్పావై దివ్య ప్రబంధ ప్రవచనాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు ప్రతిరోజు ఉదయాన్నే ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనంచేసుకుంటూప్రవచనాలనుశ్రద్ధగావింటున్నారు.ధనుర్మాస ంలోని ఐదవ రోజున ఆలయ ప్రధానార్చకులు, తిరుప్పావై దివ్య ప్రబంధ ప్రవచకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు కర్మ సిద్ధాంతంపై విశదమైన ప్రవచనం చేశారు. మానవుడు చేసిన పుణ్య, పాప కర్మలను తప్పక అనుభవించాల్సిందేనని, పుణ్యకర్మలు ఎక్కువగా చేస్తే పాపకర్మలు నశిస్తాయనుకోవడం పొరపాటని స్పష్టం చేశారు. రెండు కర్మల ఫలితాలను అనుభవించడం అనివార్యమని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరామచంద్రుడి పట్టాభిషేక సమయంలో ఎదురైన విఘ్నాలను ఉదహరిస్తూ, కర్మఫల సిద్ధాంతం ఎంత శక్తివంతమైందో వివరించారు. తిరుప్పావైలో గోదాదేవి ప్రారంభించిన ధనుర్మాస వ్రతంలో గోపికలకు సూచించిన నియమాలను ఆచార్యులు కళ్లకు కట్టినట్లుగా వివరించారు.భగవంతుని నామాన్ని మనస్సులో నిలుపుకొని జీవన ప్రయాణం కొనసాగిస్తే ఎలాంటి కష్టాన్నైనా సులభంగా అధిగమించవచ్చని తెలిపారు.నోరారా శ్రీమన్నారాయణ నామాన్ని ధ్యానించినచో సంచిత, ఆగామి పాపములన్నీ అగ్నిలో పడిన దూది వలె భస్మమవుతాయని ఉద్ఘాటించారు.ఈ ధనుర్మాస కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఉభయవేదాంత ప్రవర్తకులు, పండితులైన శిరిశినహాల్ నర్సింహమూర్తి ఆచార్యులు భక్తులకు ఆశీర్వచనాలు అందిస్తున్నారు. అలాగే వికాస తరంగిణి కోరుట్ల శాఖ సభ్యులు ప్రతిరోజు ఆలయంలో మంగళహారతులు, గోవింద నామ సంకీర్తనలతో వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతున్నాయి. ప్రతిరోజూ ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ అర్చకులు సేనాపతి ఆచార్య కృష్ణ? చంద్ర తీర్థప్రసాద వినియోగం చేస్తున్నారు. ధనుర్మాస ఉత్సవాలు కోరుట్ల పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపుతున్నాయని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ముత్తారం ఎంపీడీఓ జి. లలిత సస్పెన్షన్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 20:** కమాన్‌పూర్ ఎంపీడీఓగా పనిచేసిన సమయంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో ముత్తారం ఎంపీడీఓ



జి. లలితను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జి. లలిత పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీలో ఏపీడీగా డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఎం. తిరుపతి అవినీతి ఆరోపణలతో సేవల నుంచి తొలగించబడిన విషయం తెలిసిందే. విచారణ సమయంలో అప్పటి కమాన్‌పూర్ ఎంపీడీఓగా ఉన్న జి. లలితకు అవినీతి సొమ్ములో వాటా అందినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి వాంగ్మూలం ఇచ్చారని, ఫోన్‌పే స్క్రీన్‌షాట్లు కూడా సమర్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ వ్యవహారంపై పీడీ హౌసింగ్ జె. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించగా, జి. లలితపై చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు లభించాయని, అలాగే విచారణకు ఆమె సహకరించలేదని పీడీ హౌసింగ్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు.పీడీ హౌసింగ్ నివేదికతో పాటు అందుబాటులో ఉన్న సాక్ష్యాల పరిశీలన అనంతరం జి. లలితను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో హెడ్‌క్వార్టర్‌ను వదిలి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# దర్యాపూర్ నూతన సర్పంచ్ రాజన్నకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం సన్మానం



**ముత్తారం, డిసెంబర్,20 (ప్రజా జ్యోతి):** మండలంలోని నూతనంగా ఎన్నికైన దర్యాపూర్ గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్యను తెలంగాణ ఉద్యమకారుల సంఘం మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజి రెడ్డి సన్మానించారు.ఈనెల 11వ తేదీన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో దరియపూర్ సర్పంచిగా ఎన్నికైన రాపల్లి రాజయ్యకు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ గా కృషి చేస్తూ అందరి మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరిన్ని పదవులు చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి,పరిపాటి దేవేందర్ రెడ్డి, కాసు సమ్మయ్య లు పాల్గొన్నారు.

# ఈ నెల 22 సోమవారం నాటి గ్రీవెన్స్ రద్దు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** రేపు సోమవారం (ఈ నెల 22 న) అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగే మొదటి సమావేశంలో భాగంగా..సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలిసి ఉంటుందన్నారు. అందువల్ల ( సోమవారం) ఈ నెల 22 న జరగాలిసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.